# మానభంగాల పేరుతో డబ్బు సంపాదన?

రంపచోడవరం, ఏప్రిల్ 11(పెరిన్యూస్): అమాయకులైన గిరిజన స్త్రీలను మానభంగాల వంటి కేసుల్లో ఇరికించి కొందరు లబ్ధి పొందుతున్నారని రంప చోడవరం డి.ఎస్.పి. ఎం. బలరామకృష్ణ 'పెరిన్యూస్' ప్రతినిధితో అన్నారు. గిరిజన స్త్రీలవద్దకు వెళ్ళి వారిచేత తాము మానభంగానికి గురయ్యామన్న ఫిర్యాదు చేయించి జిల్లా కలెక్టర్ ఆ గిరిజన స్త్రీలకి ఇచ్చే సహాయాన్ని వీళ్ళు కాజేస్తున్నారని అభిప్రాయన్ని ఆయన వ్యక్తం చేశారు. చిన్న గెద్దాడ గ్రామంలోని విశవాల అమరావతి అనే ఆమెచేత తప్పుడు ఫిర్యాదు రాయించినందుకు శక్తి సామాజిక సంస్థ డైరెక్టర్ పి. శివరామకృష్ణను, కారం బాబూరావు అనే ఒక తెలుగుదేశం మండలాధ్యక్షునిపైనా అరెస్టు వారెంట్ జారీ అయినట్లు డి.ఎస్.పి. చెప్పారు. సామాజిక సంస్థల ముసుగులో ఇటువంటి కార్యకలాపాలు చేసేవారిపై తాము నిఘావేసి ఉంచామని బలరామకృష్ణ చెప్పారు.